
# దేశంలో 'బెంగాల్ గెజిట్'.. హైదరాబాద్‌లో 'రిసాలా టబ్బి'



గ్రూప్స్ ప్రత్యేకం
ఉద్యమ చరిత్ర

### జనవరి 20 తరువాయి

**26. ఆరో నిజాం పాలనలో ముల్కీయేతరులకు మద్దతుగా కింది వాటిలో ఏ పత్రిక రాసింది?**
ఎ. బెంగాల్ గెజిట్ బి. రిసాలా టబ్బి
సి. ఇలాహి బక్ష్ డి. హైదరాబాద్ రికార్డర్
**జవాబు – సి**

**వివరణ –**
- నాన్ ముల్కీలకు అనుకూలంగా ఉన్న 'ఇలాహిబక్ష్' పత్రిక 'హైదరాబాద్‌ను పరిపాలించే తెలివైన ముల్కీలు ఎక్కడ దొరుకుతారు' అని ప్రశ్నించింది.
- ముల్కీయేతరులు సాలార్‌జంగ్ ఆహ్వానించిన వ్యక్తుల వారసులని 'ది మొహమ్మదీన్' పత్రిక పేర్కొంది
- ఆ సమయంలో ముల్కీ, నాన్ ముల్కీ సంచికపై అనేక పత్రికలు వార్తలు, సంపాదకీయాలను ప్రచురించాయి

**బెంగాల్ గెజిట్**
- ఇది భారతదేశపు మొదటి వార్తాపత్రిక. జేమ్స్ అగస్టస్ హికీ దీన్ని 1780లో స్థాపించాడు.
- గస్తీ నిషాన్ 53 వంటి నిజాం ప్రభుత్వ ఆర్డినెన్స్‌లను అధిగమించడం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడానికి అనేక ఆంగ్ల, తెలుగు, ఉర్దూ వార్తా పత్రికలు ప్రచురించారు.
- ఇది భావ ప్రకటన, పత్రికా స్వేచ్ఛను నిషేధించింది.

**రిసాలా టబ్బి**
- ఇది ఉర్దూలో ప్రచురితమయ్యే మెడికల్ జర్నల్
- దీన్ని 1859లో స్థాపించారు
- హైదరాబాద్‌లో ఇదే మొదటి వార్తా పత్రిక

**హైదరాబాద్ రికార్డర్**
- ఇది హైదరాబాద్‌కు చెందిన ఆంగ్ల పత్రిక
- 1885లో స్థాపించిన, నిజాం ప్రభుత్వం నిషేధించిన మొదటి వార్తా పత్రిక
- ఈ పేపర్‌లో బ్రిటిష్ రెసిడెంట్‌ను కైజర్‌గా పేర్కొన్నారు.
- 1892లో బ్రిటిష్ వారు దీన్ని నిషేధించాలని నిజాం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు.

**28. 1919లో 7వ నిజాం ఫర్మానా ద్వారా జారీ చేసిన నియమాలను ఏమని పిలుస్తారు?**
ఎ) గైర్ ముల్కీ బి) తమరాట్
సి) ముల్కీ డి) సర్ఫేఖాస్
**జవాబు : సి**

**వివరణ –** 1919లో 7వ నిజాం ముల్కీ నియమాలకు సంబంధించి నిబంధనలను జారీ చేశాడు
- ఇది ప్రధానంగా హైదరాబాద్ రాష్ట్ర నివాసితులకు విద్య, ఉద్యోగ అవకాశాలను కాపాడటానికి అమలు చేశారు
- ముల్కీలుగా పరిగణించే వారి గురించి అపెండిక్స్ 'ఎన్' ప్రస్తావించారు
- హైదరాబాద్ రాష్ట్రంలోని వివిధ సర్వీస్‌లకు ఎవరెవరిని నియమించవచ్చో సమాచారం అందించింది
- ఇది పౌర సేవల నిర్వహణ కోసం స్థాపించబడింది
- ఇది స్వతంత్రంగా, బహుళ కార్యాచరణ ఏజెన్సీగా ప్రసిద్ధి చెందింది
- అభ్యర్థుల ఎంపిక కోసం పరీక్షలు నిర్వహించడం దీని ప్రధాన పని
- ముల్కీ అనేది స్థానిక నివాసితులు అని అర్థం కలిగిన పర్షియన్ పదం
- సర్ఫేఖాస్ నుంచి వచ్చే భూ ఆదాయాన్ని రాయల్టీకి ప్రత్యేకంగా అందించడానికి ఉపయోగించాడు
- నిజాం వద్ద ఒక ప్రైవేట్ సైన్యం కూడా ఉంది. దీన్ని సర్ఫేఖాస్ సైన్యం అని పిలుస్తారు

**29. జస్టిస్ పింగళి జగన్మోహన్ రెడ్డి కమిటీకి సంబంధించి కింది ప్రకటనలను పరిశీలించండి.**
ఎ. 1952, సెప్టెంబర్ 3, 4 తేదీల్లో హైదరాబాద్ నగరంలో జరిగిన పోలీసు కాల్పులపై దర్యాప్తు చేసేందుకు జస్టిస్ పింగళి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హోంశాఖ న్యాయ విచారణ కమిటీని ఏర్పాటు చేసింది
బి. కమిటీ సుమారు 100 మంది సాక్షులను విచారించి, తన సమగ్ర నివేదికను 1952, డిసెంబర్ 28న ప్రభుత్వానికి సమర్పించింది
సి. బూర్గుల రామకృష్ణారావు(సీఎం), శివ కుమార్‌లాల్ (పోలీస్ కమిషనర్)ను కమిటీ విచారించిన కొన్ని కీలక సాక్షులు
**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) ఎ సరైనది బి) ఎ, బి సరైనవి
సి) బి, సి సరైనవి డి) ఎ, బి, సి
**జవాబు : డి**

**వివరణ –**
- 1952, సెప్టెంబర్ 3, 4 తేదీల్లో హైదరాబాద్ నగరంలో జరిగిన పోలీస్ కాల్పులపై దర్యాప్తు చేసేందుకు జస్టిస్ పింగళి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో హోం శాఖ న్యాయ విచారణ కమిటీని ఏర్పాటు చేసింది.
- జస్టిస్ పింగళి జగన్మోహన్ రెడ్డి ఆత్మకథ – ది జుడీషరీ ఐ సర్వ్‌డ (నేను సేవ చేసిన న్యాయ వ్యవస్థ)
- తెలంగాణ ప్రజల పట్ల ఆంధ్రా అధికారులు దురుసుగా ప్రవర్తించడం వల్లే ముల్కీ అల్లర్లు చెలరేగాయని ఈ పుస్తకంలో రాశారు
- ఈ కమిటీ సుమారు 100 మంది సాక్షులను విచారించి తన సమగ్ర నివేదికను 1952, డిసెంబర్ 28న ప్రభుత్వానికి సమర్పించింది.

**కమిటీ విచారించిన ప్రధాన సాక్షులు**
- బూర్గుల రామకృష్ణారావు (సీఎం)
- శివ కుమార్ లాల్ (పోలీస్ కమిషనర్)
- సుందరం పిళ్లై (డిప్యూటీ పోలీస్ కమిషనర్)
- పార్థసారధి
- మోనప్ప
- రాంలాల్

**30. స్టేట్స్ రీఆర్గనైజేషన్ కమిషన్ నివేదికలో హైదరాబాద్ రాష్ట్రం, ఆంధ్ర రాష్ట్రం గురించి వరుసగా ఏ అధ్యాయాల్లో వివరించారు?**
ఎ. 4వ అధ్యాయం, 5వ అధ్యాయం
బి. 5వ అధ్యాయం, 6వ అధ్యాయం
సి. 6వ అధ్యాయం, 7వ అధ్యాయం
డి. 3వ అధ్యాయం, 4వ అధ్యాయం
**జవాబు : బి**

**వివరణ : ఎస్ఆర్సీ నివేదిక**
- 1955, సెప్టెంబర్ 30న ఫజల్ అలీ తన నివేదికను కేంద్రానికి సమర్పించాడు
- ఎస్ఆర్సీ నివేదికను 1955, అక్టోబర్ 10న కేంద్రప్రభుత్వం పార్లమెంట్, ప్రజల ముందు ఉంచింది
- 1956, ఆగస్టు 31న రాష్ట్రపతి రాష్ట్రాల పునర్విభజన బిల్లును ఆమోదించాడు
- ఎస్ఆర్సీ నివేదికలో 5వ చాప్టర్‌లో హైదరాబాద్ రాష్ట్రం గురించి, 6వ చాప్టర్‌లో ఆంధ్ర రాష్ట్రం గురించి వివరించారు

**27. కింది ప్రకటనలను పరిశీలించండి.**
ఎ. ముల్కీ లీగ్ దక్కన్ జాతీయవాదాన్ని సమర్థించింది
బి. హిందుస్థానీని హైదరాబాద్, భారత్‌లో సామాన్య భాషగా ముల్కీలీగ్ సమర్థించింది
సి. హైదరాబాదీలను తప్పుదోవ పట్టించడం కోసం బ్రిటిష్ పాలకులు మతతత్వాన్ని సృష్టించారని ముల్కీలీగ్ భావించింది
డి. స్వతంత్ర భారతదేశంలో హైదరాబాద్ విలీనాన్ని ముల్కీలీగ్ సమర్థించింది
**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) ఎ, బి సరైనవి బి) సి, డి సరైనవి
సి) డి సరైనది డి) ఎ, బి, సి
**జవాబు : సి**

**వివరణ –**

## ముల్కీ లీగ్
- ముల్కీలు హైదరాబాద్ పౌరులు
- ముల్కీలు కానివారందరూ హైదరాబాద్ ప్రభుత్వాన్ని సంస్కరించడానికి బయట నుంచి తీసుకొచ్చిన వారు
- 1884 నుంచి మొదటి దశ
- 1883లో సాలార్‌జంగ్ 1 మరణించినప్పుడు నిజాం ఇంకా మైనర్ కావడంతో హైదరాబాద్ రాష్ట్రంలో అస్థిర పరిస్థితులు నెలకొన్నాయి.
- 1883లో మీర్‌లాయక్ అలీ ఖాన్ సాలార్‌జంగ్2 బిరుదును పొందాడు
- 1884, ఫిబ్రవరి 5న ఆయన్ని పీఎంగా నియమించారు

**సాలార్‌జంగ్ 2 తీసుకున్న నిర్ణయాలతో ముల్కీల మధ్య పెరిగిన అసంతృప్తి**
- రాష్ట్ర అధికార భాషగా పర్షియన్‌ను తొలగించి లక్నో ప్రాంత ఉర్దూను అధికార భాష చేశాడు
- రెండు సంవత్సరాల కాలంలోనే పరిపాలన, న్యాయ విభాగాల్లో కేవలం ఉర్దూనే వాడకంలో ఉండేలా చేశాడు
- ప్రభుత్వ పదవుల్లో ముల్కీలు కాని వారికి కూడా సాలార్‌జంగ్ 2 అవకాశాలిచ్చి ప్రోత్సహించాడు
- దీంతో ముల్కీల్లో అసంతృప్తి పెరిగిపోయింది
- ముల్కీలను శాంతపరచడం కోసం 1884, ఏప్రిల్‌లో సాలార్‌జంగ్ 2ను రాష్ట్ర పీఎంగా రాజీనామా చేయాలని కోరారు.

**1884 నుంచి 1911 వరకు రెండో దశ**
- దివానీ పాలకవర్గం రాష్ట్రంలో స్వయంప్రతిపత్తమైన పాలకవర్గంగా మారింది
- ముల్కీలు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తుండగా, ముల్కీలు కానివారు రాజకీయ అధికారాన్ని వశం చేసుకున్నారు

**1911 నుంచి 1948 వరకు మూడో దశ**
- ఈ కాలంలో జరిగిన అభివృద్ధి ఉస్మానియా యూనివర్సిటీ స్థాపన
- ఇది ముల్కీల్లో సాంస్కృతిక జాతీయవాదాన్ని పెంపొందించింది.
- దక్కన్ ప్రాంతంలో ముస్లీం సార్వభౌమత్వానికి ముల్కీయేతరులు కూడా మద్దతు పలికారు
- ముల్కీ మద్దతుదారులు ఈ ఆలోచనను బ్రిటిష్ వారి సూచనగా భావించారు
- కాబట్టి ప్రకటన 'సి' సరైనది

**ఇది దక్కనీ సంధికి దారి తీసింది. ఇందులో..**
- విద్యా పాలనా విభాగాల్లో లక్నో ప్రాంతపు ఉర్దూను మధ్యస్థంగా స్వీకరించారు
- హిందూ, ముస్లిం సంస్కృతి ఆధారంగా హైదరాబాద్ రాష్ట్రం అనే భావజాలానికి ముల్కీలు మద్దతునిచ్చారు. కాబట్టి ప్రకటన బి సరైనది
- పై సంఘటనలన్నీ దక్కన్ జాతీయవాదం పరిణామానికి దారి తీశాయి. కాబట్టి ప్రకటన 'ఎ' సరైనది
- భారతదేశంలో హైదరాబాద్ రాష్ట్రం విలీనం తర్వాత ఇక్కడ మిలిటరీ గవర్నర్ జేఎన్ చౌదరి ఆధ్వర్యంలో పరిపాలన జరిగింది.
- హైదరాబాద్ రాష్ట్రంలో పెద్ద ఎత్తున నియామకాలు జరిగాయి.
- కానీ స్థానికేతరులు ఈ పదవులు ఎక్కువగా ఆక్రమించారు.
- దీంతో స్థానికుల్లో అసంతృప్తి పెరిగి ఆందోళనకు దారి తీసింది.
- ఎందుకంటే ఇది ముల్కీ నియమాలకు వ్యతిరేకం.
- దీన్ని బట్టి భారతదేశంలో హైదరాబాద్ విలీనానికి ముల్కీల మద్దతు లేదు.
- కాబట్టి ప్రకటన 'డి' సరైనది కాదు.

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్



### విద్య, ఉద్యోగ సమాచారం

**కోల్ మైన్స్‌లో...**
**కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 115
- **పోస్టులు:** సోషల్ సెక్యూరిటీ అసిస్టెంట్, గ్రేడ్–3 స్టెనోగ్రాఫర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 15
- **వెబ్‌సైట్:** https://starrating.coal.gov.in

**ఐఐజీలో..**
**నవీ ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియోమ్యాగ్నటిజం (ఐఐజీ)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 20
- **పోస్టులు:** ప్రాజెక్ట్ అసిస్టెంట్, ప్రాజెక్ట్ అసోసియేట్, జేఆర్ఎఫ్, ఆర్ఏ, కన్సల్టెంట్
- **దరఖాస్తు, చివరితేదీ, ఎంపిక వెబ్‌సైట్‌లో చూడవచ్చు**
- **వెబ్‌సైట్:** https://iigm.res.in

**ఏఐసీలో...**
**అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఏఐసీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 55
- **పోస్టులు:** మేనేజ్‌మెంట్ ట్రెయినీ
- **విభాగాలు:** జనరలిస్ట్, ఐటీ, ఆక్చూరియల్
- **దరఖాస్తు :** ఆన్‌లైన్‌లో
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **చివరి తేదీ:** ఫిబ్రవరి 20
- **వెబ్‌సైట్:** www.aicofindia.com

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్స్ : కరెంట్ అఫైర్స్, అన్ని రకాల పోటీ పరీక్షల మెటీరియల్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# ఏ విటమిన్‌ను తీసుకోవడం వల్ల స్కర్వీని నివారించవచ్చు?

పోటీ పరీక్షల ప్రత్యేకం
## జనరల్ సైన్స్




### జనవరి 21 తరువాయి

**205. అతి ప్రాచీన పక్షి శిలాజమైన ఆర్కియోప్టెరిక్స్‌ను ఎక్కడ కనుగొన్నారు?**
1. జర్మనీ 2. ఇటలీ
3. ఇండియా 4. ఉత్తర అమెరికా

**206. విశ్వదాత అని ఏ బ్లడ్ గ్రూప్ అంటారు?**
1. O 2. AB 3. AB 4. B

**207. విశ్వగ్రహీత అని ఏ బ్లడ్ గ్రూప్ అంటారు?**
1. AB 2. O 3. B 4. A

**208. లూకేమియా వ్యాధి దేనికి సంబంధించినది?**
1. రక్తం 2. నాడులు
3. చెవి 4. ఊపిరితిత్తులు

**209. ECG ని దేని గురించి తెలుసుకోవడానికి వాడుతారు?**
1. ఊపిరితిత్తులు 2. మెదడు
3. మూత్రపిండాలు 4. హృదయం

**210. కిరణజన్య సంయోగక్రియలో పాల్గొనేది?**
1. హరితరేణువు 2. కేంద్రకం
3. కణద్రవ్యం 4. మైటోకాండ్రియా

**211. చర్మం శ్వాసేంద్రియం కాని జంతువు?**
1. బొద్దింక 2. వానపాము
3. జలగ 4. సాలమాండర్

**212. అప్పుడే జన్మించిన శిశువులో శ్వాసక్రియ రేటు నిమిషానికి?**
1. 32 2. 26 3. 28 4. 72

**213. శ్వాసక్రియ జరిగేది?**
1. మొక్కల్లో
2. మొక్కలు, జంతువులు
3. అన్ని జీవుల్లో 4. ఏదీకాదు

**214. వానపాములో రక్తం రంగు?**
1. ఎరుపు 2. నీలం
3. నలుపు 4. తెలుపు

**215. విటమిన్స్ చరిత్ర ఎప్పటిది?**
1. 18వ శతాబ్దం 2. 17వ శతాబ్దం
3. 16వ శతాబ్దం 4. 15వ శతాబ్దం

**216. గాయాలను మాన్పి, ఎముకలను అతికించడానికి తోడ్పడే విటమిన్?**
1. C 2. B 3. $B_{12}$ 4. $B_1$

**217. విటమిన్–E రసాయన నామం?**
1. టోకోఫెరాల్ 2. కాల్సిఫెరాల్
3. కెరోటిన్ 4. బయోటిన్

**218. ప్రథమ చికిత్సకు మూలం ?**
1. ఇస్మార్క్ 2. వెంట్
3. డార్విన్ 4. ఫంక్

**219. రికెట్స్ అనే వాధి దేనికి సంబంధించింది?**
1. ఎముకలు 2. కండరాలు
3. నాడులు 4. రక్తం

**220. 'బేరియం' దేనికి ఉపయోగం?**
1. రక్తవర్గాలను చెక్ చేయడానికి
2. ఆహార నాళాన్ని X–ray తీయడానికి
3. మెదడును X–ray తీయడానికి
4. కడుపును X–ray తీయడానికి

**221. ఏ విటమిన్‌ను తీసుకోవడం వల్ల స్కర్వీని నివారించవచ్చు?**
1. C 2. A 3. B 4. D

**222. ఓజోన్ పొరకు నష్టం కలిగించేవి?**
1. కార్బన్‌డైఆక్సైడ్
2. లెడ్ ఆక్సైడ్
3. క్లోరోఫ్లోరో కార్బన్‌లు
4. నైట్రోజన్

**223. హ్రస్వ దృష్టిని దేని ద్వారా సవరించవచ్చు?**
1. పుటాకార కటకం
2. కుంభాకార కటకం
3. పుటాకార – కుంభాకార కటకం
4. కుంభాకార – పుటాకార కటకం

**224. మానవశరీరంలో అతి పెద్ద అవయవం?**
1. వెన్నునాడులు 2. మెదడు
3. చర్మం 4. ఫీమర్‌ఎముక

**225. 'డైనోసార్' మాటకు అర్థం?**
1. భయంకరమైన పాకుడు జంతువు
2. ఘోర పాకుడు జంతువు
3. ఘోర బల్లి
4. అధమ పాకుడు జంతువు

**226. సగటు మానవుని మెదడు బరువు (కేజీల్లో)?**
1. 1.4 2. 1.6
3. 1.8 4. 2.1

**227. మానవశరీరంలో ఉన్న క్రోమోజోముల సంఖ్య?**
1. 6 జతలు 2. 23 జతలు
3. 39 జతలు 4. 25 జతలు

**228. ఎయిడ్స్ మొదటగా రిపోర్టు చేసిన నగరం?**
1. అమెరికా 2. బ్రిటన్
3. ఆస్ట్రేలియా 4. సూడాన్

**229. నత్తలో రక్తం రంగు?**
1. నీలం 2. ఎరుపు
3. నలుపు 4. తెలుపు

**230. పచ్చటి పండ్లను మార్చటానికి ఉపయోగించే వాయువు?**
1. ఇథిలిన్ 2. ఎసిటలిన్
3. అమ్మోనియా 4. కార్బన్‌డైఆక్సైడ్

**231. WBC జీవితకాలం?**
1. 22–26 రోజులు
2. 16–18 రోజులు
3. 12–13 రోజులు
4. 18–21– రోజులు

**232. పత్రాలు, ఫలాలు రాలడం దేనివల్ల కలుగుతుంది ?**
1. అబ్‌సైసిక్ ఆమ్లం 2. జిబ్బరెల్లిన్
3. NAA 4. IAA

**233. పార్థినోకార్పీ అనే పదం (అనిషేక ఫలనం) ఉపయోగించేది?**
1. విత్తనాలు లేని ఫలాలు
2. పత్రాలు లేని మొక్కలు
3. అతిచిన్న మొక్కలు
3. పెద్ద మొక్కలు

**234. ఆరోగ్యవంతమైన మానవుని శరీర ఉష్ణోగ్రత ?**
1. $93.2^0$ 2. $39^0$
3. $98.4^0$ 4. $37^0$

**235. 'వెజిటబుల్ ఆయిల్'కు ఉదాహరణ?**
1. ఆలివ్‌నూనె 2. ఆముదపు నూనె
3. పొద్దుతిరుగుడు నూనె
4. పైవన్నీ

**236. విస్కీ, బ్రాందీలో ఆల్కహాల్ శాతం ?**
1. 20–25 శాతం 2. 40–50 శాతం
3. 15–20 శాతం 4. 55–65 శాతం

**237. క్షీర విప్లవం దేనికి సంబంధించింది?**
1. చేపల ఉత్పత్తి పెంచడం
2. గోధుమల ఉత్పత్తిని పెంచడం
3. పాల ఉత్పత్తిని పెంచడం
4. వరి ఉత్పత్తులను పెంచడం

**238. నీలి విప్లవం దేనికి సంబంధించింది?**
1. చేపల ఉత్పత్తి పెంచడం
2. గోధుమల ఉత్పత్తిని పెంచడం
3. పాల ఉత్పత్తిని పెంచడం
4. వరి ఉత్పత్తిని పెంచడం

**239. ఓజోన్ పొర క్షీణతకు దారితీసే వాయువులు?**
1. మీథేన్ 2. నైట్రస్ ఆమ్లం
3. కార్బన్‌డైఆక్సైడ్ 4. పైవన్నీ

**240. కీళ్లకు సంబంధించిన వ్యాధి?**
1. ఆర్థరైటిస్ 2. డెర్మటైటిస్
3. ప్లూరిసీ 4. పై వేవికావు

**241. ట్యూబర్‌క్యులోసిస్ (క్షయ) ఏ అవయవంపై ప్రభావం చూపిస్తుంది?**
1. మూత్రపిండాలు 2. కన్ను
3. ఊపిరితిత్తులు 4. చెవి

**242. దూరపు వస్తువులను చూడంటంలో లోపాన్ని ఏమంటారు ?**
1. మయోపియా
2. ప్రెస్‌బయోపియా
3. ఆస్టిగ్మాటిజం
4. హైపర్‌మెట్రోపియా

**243. ఆరోగ్యవంత మానవుని సాధారణ BP ?**
1. 120/80 mm of Hg
2. 140/80 mm of Hg
3. 80/120 mm of Hg
4. 120/60 mm of Hg

**244. మానవ శరీరంలోని కండరాల సంఖ్య ?**
1. 629 2. 649
3. 639 4. 659

**245. సాధారణ మానవుని హృదయ స్పందన రేటు?**
1. 80 2. 70 3. 90 4. 95

**246. అమీబాలో శ్వాసక్రియ?**
1. విసరణం 2. ద్రవాభిసరణం
3. ఉచ్ఛ్వాసం 4. బాష్పోత్సేకం

**247. భూమిపై జీవాన్ని నాశనం చేసే అంశం ?**
1. అణుయుద్ధం
2. గ్లోబల్ వార్మింగ్
3. గ్రహాలు భూమిని ఢీకొనడం
4. పైవన్నీ

**248. జంతువులు నిర్వహించలేనిది?**
1. కిరణజన్య సంయోగక్రియ
2. జీర్ణక్రియ 3. శ్వాసక్రియ
4. ప్రత్యుత్పత్తి

**249. మొక్కలు ఆకుపచ్చగా ఉండటానికి కారణం?**
1. UV కాంతిని శోషించడం
2. ఆకుపచ్చ కాంతి శోషణ
3. ఆకుపచ్చ కాంతి పరావర్తనం
4. UV కాంతి పరావర్తనం

**250. ఎయిడ్స్‌కు కారణం?**
1. బ్యాక్టీరియా 2. శిలీంధ్రం
3. ప్రొటోజోవా 4. వైరస్

**251. HIVని నిర్ధారించేది?**
1. మూత్రపరీక్ష 2. మలపరీక్ష
3. రక్తపరీక్ష 4. X–ray

**252. PCR వైద్యపరీక్ష దేని నిర్ధారణకు ఉపయోగిస్తారు?**
1. కలరా 2. హృదయ సమస్యలు
3. HIV 4. చర్మ వ్యాధులు

**253. ఐరన్ లోపం వల్ల కలిగే వ్యాధి?**
1. డయాబెటిస్ 2. ఎనీమియా
3. రికెట్స్ 4. స్కర్వీ

**254. టెస్ట్ ట్యూబ్ శిశువు అంటే?**
1. అండం పరీక్షనాళికలో ఫలదీకరణం చెంది, పరీక్ష నాళికలో అభివృద్ధి చేయడం
2. అండం పరీక్షనాళికలో ఫలదీకరణం చెంది, గర్భాశయంలో అభివృద్ధి చేయడం
3. అండం ఫలదీకరణం లేకుండానే పరీక్షనాళికలో అభివృద్ధి చేయడం
4. పైవేవి కావు

**255. వైరస్ వ్యాధి?**
1. ధనుర్వాతం 2. డీసెంట్రీ
3. టైఫాయిడ్ 4. పైవేవికావు

**256. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ఎక్కడ ఉంది?**
1. చెన్నై 2. బెంగళూరు
3. న్యూఢిల్లీ 4. హైదరాబాద్

**257. వెంట్రుకల అధ్యయనాన్ని ఏమంటారు?**
1. టాక్సికాలజీ 2. హెయిరాలజీ
3. ట్రైకాలజీ 4. కైరాప్టెరాలజీ

**258. చక్కెర రసాయనికంగా ఏమంటారు?**
1. గ్లూకోజ్ 2. లాక్టోజ్
3. సుక్రోజ్ 4. ఫ్రక్టోజ్

**259. BP తగ్గించడానికి తోడ్పడే రసాయనం?**
1. రిసర్పిన్ 2. మార్ఫిన్
3. కొకైన్ 4. డై ఇథైల్ ఈథర్

**260. కింది వాటిలో RNAలో లేని నత్రజని క్షారాన్ని ఏమంటారు?**
1. గ్వానిన్ 2. అడినిన్
3. థైమిన్ 4. యురాసిల్

**261. హెపారిన్ ఉత్పత్తి అయ్యే ప్రదేశం ?**
1. ప్లాస్మా కణాలు 2. ప్లీహ కణాలు
3. కాలేయ కణాలు 4. రక్త కణాలు

**262. కింది వాటిలో సరైన వ్యాఖ్య?**
1. మొక్కలు అన్ని సమయాల్లో కిరణజన్య సంయోగక్రియను నిర్వర్తిస్తాయి
2. మొక్కలు రాత్రి కిరణజన్య సంయోగక్రియ, పగలు శ్వాసక్రియ జరుపుతాయి
3. మొక్కలు పగలు కిరణజన్యసంయోగక్రియ, అన్ని సమయాల్లో శ్వాసక్రియ జరుపుతాయి
4. ఏదీ కాదు

**263. 'జీవానికి భౌతికాధారంగా' పిలిచేది?**
1. కేంద్రకం 2. రైబోజోమ్
3. జీవపదార్థం 4. మెటోకాండ్రియా

**264. 'ఆడమ్స్ ఆపిల్'గా పిలిచే గ్రంథి ?**
1. అడ్రినల్ 2. కాలేయం
3. థైరాయిడ్ 4. థైమస్

**265. 'అమ్నీషియా' అంటే?**
1. చెవుడు 2. జ్ఞాపకశక్తి లోపం
3. నిద్రలేమి 4. అధిక ఆకలి

**266. వర్ణాంధత్వం గల వ్యక్తి వేటిని గుర్తించలేడు?**
1. ఎరుపు
2. ఎరుపు, ఆకుపచ్చ, నీలం
3. వయలెట్, నీలం
4. అన్ని రంగులు

**267. హైడ్రోఫోబియా (జలభీతి) దేని కాటు వల్ల కలుగుతుంది?**
1. పాము 2. కుక్క
3. తేనెటీగ 4. బ్యాక్టీరియా సంక్రమణ

**268. వాతావరణంలోని ఏ వాయువు UV కిరణాలను శోషిస్తాయి?**
1. $CH_4$ 2. $O_3$
3. $N_2$ 4. He

**269. మానవునిలో ఎముకల సంఖ్య?**
1. 206 2. 216
3. 218 4. 220

**270. అత్యధిక కుంకుమపువ్వును ఉత్పత్తి చేసే రాష్ట్రం ?**
1. ఉత్తరప్రదేశ్ 2. తమిళనాడు
3. జమ్మూకశ్మీర్ 4. కేరళ

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 205.1 | 206.1 | 207.1 | 208.1 |
| 209.3 | 210.1 | 211.1 | 212.1 |
| 213.3 | 214.1 | 215.1 | 216.1 |
| 217.1 | 219.1 | 220.1 | 221.1 |
| 223.1 | 224.3 | 225.3 | 226.1 |
| 227.1 | 228.2 | 229.1 | 230.1 |
| 231.3 | 252.1 | 233.1 | 234.3 |
| 235.4 | 236.2 | 237.3 | 238.1 |
| 239.4 | 240.1 | 241.3 | 242.1 |
| 243.1 | 244.3 | 245.2 | 246.1 |
| 247.4 | 248.1 | 249.3 | 250.4 |
| 251.3 | 252. 3 | 253.2 | 254.2 |
| 255.2 | 256.4 | 257.3 | 258.3 |
| 259.1 | 260.3 | 261.3 | 262.3 |
| 263.3 | 264.3 | 265.2 | 266.3 |
| 267.3 | 268.2 | 269.1 | 270.3 |

విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..